# 64th Vardhanthi of Bharata Ratna Dr. B. R. Ambedkar

తేది:06.12.2019

భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 64వ వర్ధంతిని పురస్కరించుకుని సంస్మరణ సభను ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ద్రావిడ విశ్వవిద్యాలయం అకడమిక్ డీన్ ఆచార్య శ్రీనివాసకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సభకు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య జి.లోకనాథరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అంబేద్కర్ విశ్వమానవుడు అని, ఆయన ప్రబోధాలు విశ్వమానవ కళ్యాణం కోసమని కొనియాడారు. అంబేద్కర్ వర్ధంతి సభను ద్రావిడ విశ్వవిద్యాలయం అధికారికంగా నిర్వహించడం తనను తాను గౌరవించుకోవడం అన్నారు. అంబేద్కర్‌పై పరిశోధన చేయడానికి చరిత్ర శాఖలో అసిస్టెంట్ ప్రొఫెసర్ హర్షవర్ధన్‌కు మూడు సంవత్సరాల స్టడీ లీవ్ మంజూరు చేశామని తెలిపారు.

విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధ గారు మాట్లాడుతూ...స్వాతంత్ర్యానికి పూర్వమే మహిళల హక్కులను గురించి పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. సభకు వక్తగా విచ్చేసిన విశ్రాంత ఆచార్యులు బి.కృష్ణారెడ్డి అంబేద్కర్ జీవితాన్ని, వ్యక్తిత్వాన్ని గురించి వివరించారు. మరో వక్త ఆచార్య మధుజ్యోతి గారు మాట్లాడుతూ... ఎమ్మెల్యేలు పార్టీ మారాలంటే ఎన్నికలకు అయిన ఖర్చును ప్రభుత్వానికి చెల్లించాలని నిబంధన తేవాలని అన్నారు. స్వేచ్ఛ అనేది హద్దులు మీరకుండా ఉండాలని అభిప్రాయపడ్డారు. జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ డా.ఎస్.చిన్నరెడ్డెయ్య, ఇతర ప్రోగ్రామ్ ఆఫీసర్లు, విశ్వవిద్యాలయంలోని పీఠాధ్యక్షులు, శాఖాధ్యక్షులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు విద్యార్థినీ విద్యార్థులు భారతరత్నకు ఘనంగా అంజలి ఘటించారు.




VERSITY
Organized by
Time: 11.00 a.m




DRAVIDIAN UNIVERS
Srinivasavanam Kuppam-517426 Chittoor District Andhra Pradesh
64th Vardhanthi of Bharata Ratna Dr. B.R.AMBEDKAR
Chief Guest
Prof.G.Lokanadha Reddy
Hon'ble Vice-Chancellor (FAC)
Speakers
Prof.B.Krishna Reddy
Prof.K.Madhu Jyoti
SPMVV Tirupati
Prof.D.Srinivas Kumar
Dean Academic Affairs
Time: 11.00 a.m



